# రాక్షసుడు

ఆ ముగ్గురు కుర్రాళ్ళ పేర్లు మధు, బాలాజీ, సోమశేఖర్. బాల్యావస్థ దాటి నూనూగు మీసాల నూత్న యౌవనములోకి ఇంకా ప్రవేశించలేదు వాళ్ళు. అద్భుతాలంటే ఎగిరిగంతేసే వయస్సు వాళ్ళది. సాహసం అంటే ప్రాణం పెట్టేంత ఉత్సాహం. తెలిసీ తెలియని తొందరపాటు. ఆ వయసే. అలాంటిది.

వాళ్ళుండే గ్రామానికానుకుని ఓ చిన్న సైజు అడవి ఉన్నది. ఓ శెలవురోజున వాళ్ళలోని ఉత్సాహం ఆ అడవివైపు దారి తీయించింది. ఇళ్ళల్లో చెప్పకుండా బయల్దేరారు. అడవి ఎలా ఉంటుందో తెలుసుకోవాలన్న వాళ్ళ కోరిక ఇన్నాళ్ళకి తీరబోతూంది.

లోపలికి వెళ్ళేకొద్దీ వాళ్ళలోని ఉత్సాహం ఉరకలు వేయసాగింది. స్కూల్లో మాస్టారు వర్ణించి చెప్పగా వినడమే తప్ప ఇంతవరకూ వాళ్ళెప్పుడూ అడవిని చూసి ఉండలేదు. ఎత్తైన రకరకాల వృక్షాలు, పూలమొక్కలు, తీగెలు, గుబురు పొదలు, బండరాళ్ళూ, చక్కని ప్రకృతి దృశ్యాలు ఎంతో మనోహరంగా ఉన్నాయి. ఎంత చూసినా తనివి తీరడం లేదు వాళ్ళకి.

మధు ఉద్వేగంగా అడిగాడు, "పులులూ సింహాలూ ఉంటాయంటావా?"

"ఒకప్పుడెప్పుడో ఉండేవట. ఇప్పుడు లేవు" అన్నాడు సోమశేఖర్. అది విని మిగిలిన ఇద్దరి కళ్ళల్లోనూ నిరుత్సాహం తొణికిసలాడింది. స్కూల్లో తెలుగుమాస్టారు చెప్పిన ఎన్నో సాహసగాధలు ఆ

పసుపులేటి తాతారావు



# రాక్షసుడు

క్షణాన వాళ్ళ స్మృతి పథంలో మెదిలాయి. తమకూ ఆ కథల్లోని హీరోల్లాగా ఏదైనా సాహసకృత్యం చేసే అవకాశం వస్తే ఎంత బాగుండును? అనుకున్నారు. బాలనాగమ్మ కథలో పన్నెండేళ్ళ బాలుడే నరమాంసం రుచిమరిగిన పులిని వీరోచితంగా చంపగలిగాడు. తాము అంతకంటే కొంచెం పెద్ద వాళ్ళేకదా, తాము మాత్రం ఎందుకు పోరాడలేరు?- అదీ వాళ్ళ ధీమా.

బాలాజీకి హఠాత్తుగా ఏదో గుర్తొచ్చింది.

"పులుల సంగతేమోగానీ, ఒక రాక్షసుడెవరో ఈ అడవిలో తిరుగుతున్నాడట. అందరూ అనుకుంటున్నారు" అన్నాడు.

సోమశేఖర్ విరగబడి నవ్వాడు దానికి. "ఈ కాలంలో రాక్షసులేమిటి? అంతా నీపిచ్చి" అన్నాడు.

తన మాటనలా కొట్టిపారేసినందుకు బాలాజీ కొరకొరా చూసాడు అతనివైపు. "ఎందుకలా నవ్వుతావ్? నేనేం ఊహించి చెప్పడం లేదు. చూసిన వాళ్ళు చెప్పారు" అన్నాడు ఉడుక్కుంటూ. "నిజమేరా, నేనూ విన్నాను" అంటూ సపోర్ట్ ఇచ్చాడు మధు.

"నీ మొహం, రాక్షసుడూ లేడు, భూతంలేదు. అవన్నీ పుకార్లు. కొంత మంది కావాలని పుకార్లు పుట్టిస్తుంటారు."

"రాత్రిపూట ఊళ్ళోకి అరుపులు కూడా వినిపిస్తున్నాయట. చాలామంది విన్నారు" అన్నాడు మధు.

"అదంతా బోగస్. వాళ్ళేదో అరుపులు విని రాక్షసుడనుకున్నారేమో. పూర్వం త్రేతాయుగం, ద్వాపరయుగం నాటి కాలాల్లోనే రాక్షసులుండే వాళ్ళట. ఈ కాలంలో అలాంటి వాళ్ళెవ్వరూ లేరు. నాకు బాగా తెలుసు" అన్నాడు సోమశేఖర్.

ఇంక ఆ సంభాషణ అక్కడితో ఆపేసారు. బాలాజీ ఉన్నట్టుండి అన్నాడు, "చూస్తూ ఉండు, నీ కళ్ళతో నువ్వే చూస్తావు రాక్షసుణ్ణి."

సోమశేఖర్ నవ్వాడు. "సరే. చూస్తే అప్పుడు నమ్ముతాలే" అన్నాడు.

మళ్ళీ మామూలుగా అడవి ప్రదేశాన్ని చూడ్డంలో ఉన్న ఆనందాన్ని చవిచూస్తూ ముందుకు కదిలారు. వాళ్ళ ఉత్సాహం ఇంతా అంతాకాదు. కనబడిన రాయల్లా తీసి ఆకాశంలోకి శక్తి కొలదీవిసురుతున్నారు. చేతికందిన చెట్టు కాయల్ని తెంపి నోటితో కొరికి పారేస్తున్నారు.

"జాగ్రత్తరోయ్. అడవుల్లో కొన్ని గమ్మత్తయిన కాయలుంటాయి. తినగానే మనిషి రూపం పోయి ఏ కోతిరూపమో కొంగరూపమో వచ్చేస్తుంది" అన్నాడు మధు.

"అవునవును, అదేదో కథలో... " అంటూ ఏదో చెప్పబోయాడు బాలాజీ.

"ఛ .... నోర్మూయండి, అవన్నీ కథల్లోనూ, సినిమాల్లోనూ జరిగే సంగతులు, నిజంగా అలాంటి కాయలు ఎక్కడా వుండవు." మధ్యలోనే తుంచేస్తూ చెప్పాడు సోమశేఖర్.

బాలాజీ ఉక్రోషంతో ఉడికిపోయాడు. మధుకి కూడా అతని పద్ధతి అంతగా నచ్చలేదు. తామేం చెప్పినా కాదంటున్నాడని నిరసనగా మూతి ముడిచారు. అయితే అది కాస్సేపే. చెట్ల కొమ్మల్లోంచి కోయిల కంఠం వినబడగానే అదంతా మరచిపోయారు. వాళ్ళు కూడా "కో .... " అని అరుస్తూ దాన్ని రెచ్చగొట్టసాగారు. వాళ్ళు రెచ్చగొట్టే కొద్దీ అది ఇంకా ఇంకా గట్టిగా అరుస్తోంటే అదెంతో సరదాగా అనిపించింది వాళ్ళకి.

ఏదో గుర్తొచ్చినట్టు సడన్‌గా అడిగాడు బాలాజీ. "ఒకవేళ రాక్షసుడు నిజంగా వస్తే ఏం చేద్దాం?" అని.

సోమశేఖర్ నవ్వి "ఏం చేద్దామో నువ్వే చెప్పు" అన్నాడు.

"మనం ముగ్గురుం ఉన్నాం. తలుచుకుంటే రాక్షసుణ్ణి మనం చంపలేమా?" అని అడిగాడు మధు.

"ఎందుకు చంపలేం? నేను చేతులు విరిచి పట్టుకుంటాను. నువ్వు కాళ్ళు కదలకుండా పట్టుకో. మన బాలాజీగాడు పీకపిసికి చంపేస్తాడు. సింపుల్" అన్నాడు సోమశేఖర్ వ్యంగ్యంగా.

ఆ మాటల్లో ఉన్న వ్యంగ్యాన్ని వాళ్ళిద్దరూ గమనించక పోలేదు. అయినా అదంతగా పట్టించుకోకుండా చాలా సీరియస్‌గా ఆలోచించసాగారు. చావుబతుకుల సమస్య మరి! రాక్షసుడు నిజంగా రావాలీ, సోమశేఖర్‌గాడు భయంతో హడలెత్తిపోవాలీ, అప్పుడు తామే ఆ రాక్షసుణ్ణి ఎలాగోలా చంపి వాడిని ప్రాణాపాయం నుంచి రక్షించాలి. అప్పుడు కానీ వాడి తిక్క కుదరదు. ఆ సమయం నిజంగా వస్తే బాగుండునని ఆలోచించసాగాడు మధు.

"రాక్షసుడికి నుదుటిమీద ఒంటికన్ను గనక ఉంటే మన పని ఈజీ అవుతుంది" అన్నాడు బాలాజీ.

"ఏం?"

"మనమూ కన్ను పీకేసా మనుకో. వాడు గుడ్డివాడైపోతాడు. మనం ఎక్కడున్నామో తెలీక తచ్చాడుతుంటాడు. అప్పుడు మనం రాళ్ళతో కొట్టి చంపొచ్చు" అన్నాడు.

వాడి ఆలోచనకి ఫకాలున నవ్వాడు సోమశేఖర్. "రాక్షసుడు ఎంత ఎత్తుంటాడో తెలుసా? కన్ను పీకేస్తావ్ కానీ" అన్నాడు. మధు వెంటనే కల్పించుకొని చెప్పాడు. "ఏం ఫర్వాలేదు. నాకు గురి బాగా వచ్చు. తీసిపెట్టి కొట్టానంటే వాడి కన్నుగుడ్డు మూడు ముక్కలవ్వాలి. కావా


పాము పగ

మీకళ్ల ముందే పాము కోరలు పట్టి గరళం పిండి-
గబగబా త్రాగేస్తాడతగాడు- అంతేనా! తలకాయతో
మొదలెట్టి కొంచెం కొంచెంగా విష సర్పాన్ని అరగి
స్తాడు! అతని చేష్టలు! అతని శక్తి సామర్థ్యాల మీద
సుప్రసిద్ధ రచయిత్రి ఇంటర్‌వ్యూ! సచిత్రం!

లంటే చూసుకోండి" అంటూ ఓ రాయి తీసి మామిడి చెట్టుపైకి గురిచూసి విసిరి కొట్టాడు, తన గురి ఏ పాటిదో నిరూపించుకోనేందుకు. అతని గురి నిజంగానే అద్భుతం చెట్టుమీది మామిడికాయ రాయి వేటుకి తెగి దబ్బున క్రింద పడింది అది తీసుకొని ముగ్గురూ తింటూ మరి కొంచెం దూరం ముందుకెళ్ళారు

అక్కడో లోతైన కందకం కనబడింది వాళ్ళకి చూస్తుంటే కళ్ళు తిరిగేంత లోతుగా ఉంది దాని గోడలు చాలా నిటారుగా ఉన్నాయి పొరపాటున ఎవరైనా అందులో పడితే పైకి రావడం దాదాపు అసంభవం గోడల్లోంచి మొలిచిన చిన్న చిన్న మొక్కలు తలలు పైకెత్తి చూస్తున్నట్లుంది కందకం అడుగున రెల్లుగడ్డి మొలిచి నేలని కప్పేసింది

"చూస్తుంటే ఎవరో కావాలని తవ్వినట్టు లేదూ?" బాలాజీ అడిగాడు ఉత్సాహంగా.

"అవును, చదునుగా నాలుగు పలకలుగా ఉంది" అన్నాడు మధు.

"మీకింకా తెలీదా? వీటిని కావాలనే తవ్వుతారు" అన్నాడు సోమశేఖర్.

మిత్రులిద్దరూ ఎందుకన్నట్లు చూసారతని వంక. సోమశేఖర్ వివరించసాగాడు. "వేటగాళ్ళు ఏవైనా పెద్ద జంతువుల్ని పట్టుకోవాలనుకున్నప్పుడు ఇలాంటి గోతుల్ని తవ్వి కనబడకుండా దానిమీద గడ్డి కప్పేస్తారు. ఆ జంతువు చూసుకోకుండా గడ్డిమీంచి నడిచి గోతిలో పడిపోతుంది. కొన్నాళ్ళు ఆహారం పెట్టకుండా మాడ్చి అప్పుడు పైకి తీస్తారు."

తమకు తెలీని విషయాలు సోమశేఖర్‌కి తెలిసినందుకు లోలోపలే ఉడుక్కున్నారు మిత్రులిద్దరూ

ఉన్నట్టుండి హఠాత్తుగా చప్పట్లు కొట్టసాగాడు బాలాజీ "తెలిసింది, తెలిసింది" అని అరిచాడు సంతోషంగా మిత్రులిద్దరూ "ఏం తెలిసిందా" అని ఆశ్చర్యంతో చూసారు

"రాక్షసుడొస్తే దీనిమీద గడ్డిపరిచేసి వాణ్ణి చుట్టూ తిప్పిద్దాం మనవైపు రాబోయి గోతిలో పడిపోతాడు" అన్నాడు విషమ సమస్యకు పరిష్కారం కనుక్కున్నంత సంతోషంగా

"అదిసరే అంత గడ్డి ఇప్పుడెక్కడి నుంచి తీసుకొస్తాం? ఎలా పరుస్తాం?" అని అడిగాడు మధు బాలాజీ తన పొరపాటు గ్రహించి నాలుక కరుచుకున్నాడు సోమశేఖర్ వాడి తొందరపాటుతనానికి నవ్వుకున్నాడు

"ఒరేయ్, ఆ మెరుస్తున్న దేమిటంటావ్?" అంటూ కందకంలోకి చూపిస్తూ ఒక అడుగు ముందుకు వేసాడు బాలాజీ "ఏదీ" అంటూ మధు కూడా కందకం అంచు దగ్గరికి వెళ్ళి నిలబడ్డాడు బాలాజీ కాలుకింద ఉన్న కంకర జర్రున జారింది ఆ కంగారులో బాలాజీ అసంకల్పితంగా మధు చెయ్యిని పట్టుకున్నాడు

అంతే! ఊహించని విధంగా జరిగింది. సోమశేఖర్ కళ్ళముందే, అతను వారించుదామనుకున్న వ్యవధి లేనంత సమయంలోనే అంతా జరిగిపోయింది బాలాజీ కందకంలోకి "అమ్మా" అని అరుస్తూ పడిపోయాడు అతనితో పాటే మధు కూడా లోపలికి లాగబడ్డాడు

కళ్ళప్పగించి నిశ్చేష్టుడై చూస్తుండిపోయాడు సోమశేఖర్ ముందుగా బాలాజీ పడ్డాడు కింద మధు అతని శరీరం మీద పడ్డాడు బాలాజీ స్పృహ లేకుండా పడిపోయాడు మధుకి అట్టే దెబ్బలేం తగల్లేదు లేచి నిలబడి పైకి చూస్తూ గగ్గోలుగా ఏడవసాగాడు సోమశేఖర్‌కి కాళ్ళూ చేతులూ గజగజా వణికాయి చాలా సేపటి వరకూ ఏం చేయాలో నిర్ణయించుకో లేకపోయాడు. చుట్టూ చూసాడు నిర్జన ప్రదేశమది ఎప్పుడో కానీ, ఎవ్వరో కానీ రారక్కడికి


వాళ్ళిద్దర్నీ రక్షించి పైకి తీసుకురావాల్సిన బాధ్యత తనొక్కడిమీదే ఉన్నదన్న సంగతి గ్రహించాడు వెంటనే ఏదో ఒకటి చేయకపోతే బాలాజీగాడి ప్రాణాలు దక్కవన్న సంగతి కూడా గ్రహించాడు. వేరే మార్గమేమీ తోచలేదతనికి తోచింది ఒక్కటే ఊళ్ళోకి వెళ్ళి కొంత మంది మనుష్యుల్ని వెంటబెట్టుకొని తాళ్ళతోకానీ, నిచ్చెనలతో కానీ రావాలి ఆలోచన వచ్చిందే తడవు గ్రామంవైపు పరుగు ప్రారంభించాడు

హఠాత్తుగా లోకమంతా చీకటి కమ్మినట్లయి ఆకాశం వైపు చూసాడు నల్లని దట్టమైన మేఘాలు వేగంగా కమ్ముకొస్తున్నాయి వర్షం పడబోతోందేమో అని అతను అనుకుంటుండగానే చినుకులు పడటం ప్రారంభమైంది చీకటిలో ఆ వాతావరణం, అంతకంతకీ ఎక్కువయ్యేలా ఉన్న వర్షం, తానొక్కడే ఇంత అడవిలో ఉన్నాడన్న భావం అన్నీ కలిసి అతన్ని కలవర పెట్టాయి తెలియని గాభరా ఏదో పుట్టుకొచ్చి మరింత వేగంగా పరుగుతీసాడు

తడిసి ముద్దయిపోయిన బట్టలతో, ఒగర్చుకుంటూ ఇంట్లోకి ప్రవేశించిన కొడుకుని చూసి "ఏం జరిగిందిరా" అని అడిగాడు నాగభూషణరావు కంగారు పడుతూ. ఆయాసంతో రొప్పుతూ జరిగిన సంగతంతా చెప్పాడు సోమశేఖర్. జరిగింది వినగానే కంగారెత్తిపోయి హడావుడిగా మరి కొంతమంది పెద్ద మనుషులతో కలిసి అడవిలోకి పరిగెడతాడేమో అని ఆశించాడు సోమశేఖర్ కానీ అలా జరగలేదు.

"వాళ్ళిద్దరూ చచ్చిపోయారా? బతికున్నారా?" అని అడిగాడు శాంతంగా. సోమశేఖర్ తన తండ్రి ప్రవర్తనకి ఎంతగానో ఆశ్చర్యపోయాడు.

"బాలాజీ స్పృహ తప్పిపోయాడు.



## అనిల్‌కు ఎసరు?

అనిల్‌కపూర్, జాకీష్రాఫ్‌ల జంటతో వచ్చిన చిత్రాలు అనేకం విజయవంతమై యిద్దరూ టాప్‌లో వున్నారు. కాని యిప్పుడు వీళ్ళిద్దరికీ కంటి మీద కునుకుండటం లేదట. అనిల్ సోదరుడు సంజయ్ చిత్రరంగంలోకి అడుగు పెట్టటమే కారణమట. ఏదో ఒకనాడు అనిల్‌– అన్నకు ఎసరు పెడతాడేమోనని సినీ రంగ ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారట. ఏదో ఒకనాడు జాకీష్రాఫ్ పరిస్థితి కూడా అంతేనంటున్నారు.

మధు అరుస్తూ ఉన్నాడు. తొందరగా వెళదాం రా నాన్నా" అంటూ తొందర చేయసాగాడు సోమశేఖర్.

"మీరు ముగ్గురూ అడవిలోకి వెళ్ళినట్లు ఎవరికైనా తెలుసా?" అడిగాడు అతని తండ్రి.

"లేదు"

"అయితే ఈ సంగతి ఇక్కడితో మరిచిపో. ఎవరి దగ్గరా అనకు. ప్రమాదం" అన్నాడు నాగభూషణరావు.

కరెంట్ షాక్ తగిలిన వాడిలా ఉలిక్కిపడ్డాడు సోమశేఖర్. "నాన్నా మనం వెంటనే వెళ్ళకపోతే వాళ్ళిద్దరూ చచ్చిపోతారు నాన్నా. రానాన్నా వెళ్దాం" ఆదుర్దాగా అన్నాడు సోమశేఖర్.

"నోర్మూయ్. ఇంక ఆ సంగతి మరిచిపోమని చెప్పానా లేదా? నోరెత్తావంటే చంపేస్తాను" కసిరాడు తండ్రి. తండ్రిని నమ్ముకుని ప్రయోజనం లేదని గ్రహించి బయటికి పరిగెత్తబోయాడు సోమశేఖర్. అతిని తండ్రి అడ్డుకొని పట్టి చేతులూ కాళ్ళూ కట్టేసి గదిలోకి తోసేసాడు. ఎటూ కదల్లేని పరిస్థితి అయిపోయిందతనికి.

చాలాసేపు కట్లువిప్పుకోవడానికి విఫల ప్రయత్నం చేసాడు సోమశేఖర్. అతనికి తన మిత్రులిద్దరూ ఎలా ఉన్నారో అన్నదే ధ్యాస అయిపోయింది. వాళ్ళెంత అరిచినా వినిపించుకోడానికి అక్కడ జనమెవ్వరూ ఉండరు. ఇక్కడి నుంచి ఎవరైనా వెళ్ళి రక్షించే అవకాశం లేదు. ఎందుకంటే ఆ సంగతి తనకు తప్ప మరెవ్వరికీ తెలీదు. తన పరిస్థితేమో ఇలా ఉంది. అతనికంతా నమ్మశక్యంగాకుండా ఉన్నది. ఊహించని విధంగా కలలో జరిగినట్లు జరిగిపోయిందంతా. తెల్లారేసరికి తన మిత్రులిద్దరూ స్వర్గానికి చేరుకుంటారేమో! ఆ భావం స్ఫురించగానే చలిజ్వరం వచ్చిన వాడిలా వణికిపోయాడు. దానికి తోడు హోరుమని వర్షం ఒకటి! అతని మనసులో ఎన్నో ఆలోచనలు, మరెన్నో భయాలు. చీకటి పడ్డాకా అడవి ఎంత భయంకరంగా ఉంటుందో. పాములూ, తేళ్ళూ లాంటి వేమైనా చేరతాయేమో. ఎలాగైనా వాళ్ళని రక్షించి తీరాలన్న వెర్రి పట్టుదలతో చాలాసేపు కట్లు విప్పుకోడానికి గింజుకొని గింజుకొని చివరికి నిస్త్రాణగా పడుకుండిపోయాడు.

*** *** *** ***

అక్కడ... అడవిలో కందకంలో మధు పరిస్థితి చాలా హృదయ విదారకంగా

## రాక్షసుడు

ఉంది. బాలాజీకైతే పడినప్పటి నుంచీ స్పృహలేదు. మధ్యలో ఒకటి రెండు సార్లు కదిలి నీరసంగా మూలిగాడంతే. మధు తలపైకెత్తి ఒకటే అరుస్తున్నాడు- గొంతు చిల్లులు పడుతుందా అన్నంత గట్టిగా. సోమశేఖర్ వెళ్ళిపోవడం తెలుసు. ఎవరినయినా వెంటబెట్టుకు వస్తాడేమో అని వెయ్యి కళ్ళతో ఎదురు చూశాడు. సాయంత్రం అయిపోయినా ఎవరూ రాకపోవడంతో, ఇంక ఎవరూ రారేమోనన్న ఆలోచన కలిగి ఒక్కసారిగా ఒళ్ళు జలదరించిందతనికి.

అరిచే అరుపులు వర్షపు హోరులో కలిసిపోతున్నాయి. రాత్రయ్యే కొద్దీ గుబులు ఎక్కువకాసాగింది. ఉన్న కాస్త మసక వెలుతురూ మాయమై గాఢాంధకారం అలుముకొనే సమయానికి వర్షపునీరు మోకాలి వరకూ వచ్చింది. ఎంతో నిస్సత్తువలో కూడా, బాలాజీ నీటిలో మునిగిపోకుండా ఉండేందుకు, తన రెండు చేతులతో అతన్ని లేపి నిలబెట్టి పట్టుకున్నాడు. "దేవుడా. ఈ వర్షం ఆగిపోయేలా చూడు. ఎవరయినా వచ్చి మమ్మల్ని రక్షించేలా చూడు" అంటూ వెక్కిళ్ళ మధ్య మూగగా ప్రార్థించాడు మధు- కనిపించని ఆ దేవుణ్ణి!

వర్షమింకా అలాగే కురిస్తే తప్పకుండా నీటిలో మునిగి ఊపిరాడక చచ్చిపోవడం ఖాయం అనుకున్న మధు భయం నిజంకాలేదు. క్రమంగా వర్షం తెరపి ఇచ్చింది. ఒక రాత్రప్పుడు ఇంక అరవడానికి గానీ ఏడవడానికి గానీ శక్తి సన్నగిల్లిపోయాకా సొమ్మసిల్లి ఆ కందకంలోని ఒక గోడకి జారగిలబడి పడుకుండిపోయాడు- బాలాజీని పట్టుకునే!

ఉదయానికి మెలకువ వచ్చింది. ఎప్పుడు పడిపోయారో క్రింద పడుకొని ఉన్నారు ఇద్దరూ. వంటికి బురద అంటుకొని ఉంది. బాలాజీ ఇంక లేవలేదు. అతని ప్రాణాలు ఎప్పుడో అనంతవాయువుల్లో కలిసిపోయాయి. మళ్ళీ దుఃఖం వచ్చింది. భోరున ఏడ్చాడు. రాత్రి వర్షం కాబట్టి ఎవరూ రాలేదేమో అనుకున్నాడు. బాగా తెల్లారిపోయాకా కూడా ఎందుకు రావట్లేదో అతనికి ఎంత ఆలోచించినా అర్థంకాలేదు. ఒకవైపు కడుపులో పేగుల్ని మెలిచుట్టి వేస్తున్న ఆకలిని ఎలా చల్లార్చుకోవాలో తెలియక నిస్సహాయంగా రోదిం

## పాముపగా?

నెల్లూరుజిల్లా విడవలూరు మండలంలోని భద్రాచలం గ్రామంలోని సంగు జయరామయ్య అనే వృద్ధుడు పాములు, తేళ్లు కరచినవారికి మంత్రాలు వేసే వాడట. అలాంటి పాముల నర్సయ్య ఇటీవల పాముకాటుచే మరణించాడంటే పాము పగ అనుకోవాలా? ఆగ్రామస్థులంతా ఈ వార్త విని ముక్కున వేలేసుకున్నారట!

ఈ జయరామయ్య పాములు సంచరించే ప్రాంతాలలో తను మంత్రించి యిచ్చిన యిసుక జల్లితే ఎలాంటి పాము భయం వుండదనే వాడట. అంతేగాక ఎంతటి విషనాగు కాటుకైనా తాను వేసే లింగం ప్రభావంవల్ల విషం ఎక్కదని ప్రచారం చేసుకునేవాడట. పాముల నర్సయ్యగా ప్రసిద్ధి పొందాడు. అలాంటి జయరామయ్య ఇటీవల ఓ సాయంత్రం పాలశీతలీకరణ కేంద్రానికి వెళ్లి పాలు

చాడు.

***

ఎవరో లేపినట్లయి మెలకువ వచ్చింది సోమశేఖర్‌కి. కదలబోతే చేతులకు, కాళ్ళకు కట్లు ఉండటం చూసి రాత్రి జరిగినదంతా గుర్తొచ్చిందతనికి. ఎదురుగా అతని తల్లి అన్నం కంచంతో కూర్చొని ఉన్నది.

"అమ్మా. ఈకట్లు కాస్త నువ్వయినా విప్పవే. అక్కడ వాళ్ళు చచ్చిపోతారే" అన్నాడు దీనంగా.

"అమ్మో. వద్దు. నాన్న చంపేస్తారు. దా. అన్నం తిను" అని ముద్ద కలిపి తినిపించబోయింది. ఆకలి విపరీతంగా వేస్తున్నా తినడానికి నిరాకరించాడు.

"మా బాబువి కదూ. తినమ్మా" అని బతిమాలింది.

"నేను తినను. నన్నెందుకిలా కట్టేశాడు నాన్న?" అని అడిగాడు ఏడుపు మిళితమైన స్వరంతో.

"అది నీ మంచి కోసమేరా కన్నా. రక్షించడానికి వెళ్ళే లోపులోనే వాళ్ళిద్దరూ చచ్చిపోయారనుకో. నీ మీదికి పోలీస్ కేసు వచ్చేస్తుందట. నువ్వే తోసేసావనుకొని నిన్ను జైల్లో పెట్టేస్తారట. నాన్న చెప్పారు. అందుకని ఇంక అదంతా మరిచిపోమ్మా. ఎవరి దగ్గరా అనమాకు" అన్నది బుజ్జగిస్తూ.

"మరి వాళ్ళనెవరు రక్షిస్తారు?" దిగులుగా అడిగాడు. ఆమెకి చిర్రెత్తి "ఇంకేం

పోసి వస్తుండగా పాముకాటేసిందట. ఒక ప్రక్క నోట్లోంచి నురుగులు వస్తున్నా, తనని పాము కాటేమిచేయదని, తనకి శాస్త్రీయ వైద్యం ఏమి వద్దని, వేపమండలతో మంత్రం వేసుకోసాగాడట. బంధువులు పట్టుపట్టి ఆ గ్రామంలోని ఓ ప్రైవేటు నర్సింగ్ హోమ్‌కు తీసుకెళ్లి వైద్యం చేయించబోతే ఇంజక్షన్ చేయించుకోవడానికి మొండికేసాడట. ఎలాగో బలవంతాన ఇంజక్షన్ చేసినా విషం బాగా ఎక్కడంవల్ల ఆరోగ్యం క్షీణంచసాగింది. అది గమనించిన అక్కడి డాక్టర్లు నెల్లూరు ఆస్పత్రికి తీసుకెళ్లమని సలహా ఇచ్చారట. నోట్లోంచి రక్తంవస్తున్నా లెక్కచేయక తన ఇంటికి వెళతానని పేచీ పెట్టాడట. ఎలాగో బంధువులు పట్టి బలవంతాన తెచ్చి నెల్లూరులోని డా. రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో చేర్పించారట.

ఒకరోజు మృత్యువుతో పోరాడి జయరామయ్య ఆ ఆస్పత్రిలోనే కన్నుమూశాడు.



మాట్లాడకుండా ముందు భోం చేయి" అని కసిరింది

సోమశేఖర్ తిననని మొరాయించాడు అయితే అలా ఎంతో కాలం తన పట్టుదలని నిలుపుకోలేక పోయాడు ఆకలి తట్టుకోలేక భోం చేయక తప్పలేదు ఓ క్షణంలో మిత్రులిద్దరూ గుర్తొచ్చారతనికి. 'వాళ్ళ ఆకలి ఎలా తీరుతుంది? వాళ్ళకెవరు పెడతారు అన్నం?' బాధతో సుడులు తిరిగిందతని మనసు.

ఆ తర్వాత కట్లు విప్పినా రెండు రోజుల వరకూ గదిలోంచి బయటికి రానివ్వలేదతన్ని మూడోరోజు బయటికి వదులుతూ హెచ్చరించాడు తండ్రి, "ఆ సంగతి మాత్రం ఎక్కడా నోరు జారకు. నీకే ప్రమాదం స్కూల్లో అడిగితే జ్వరం వచ్చిందని చెప్పు"

వదిలిపెట్టిందే తడవుగా రివ్వున పరిగెత్తాడు బయటికి అడవిలోకి దారితీసి తన మిత్రులు పడిపోయిన కందకాన్ని చేరుకున్నాడు అంచుకు వెళ్ళి లోపలికి తొంగి చూసాడు ఉబ్బిపోయిన రెండు శవాలు పడి ఉండటం అతని కళ్ళబడింది కుళ్ళు వాసన గుప్పుమని ముక్కుపుటాలకి తగిలింది శవాలై పడిఉన్న తన మిత్రుల్ని చూడగానే కడుపులో దేవినట్లయిందతనికి రెండే రెండు కన్నీటి చుక్కలు నిశ్శబ్దంగా బుగ్గలపైకి జారాయి దిగులుగా వెనక్కి తిరిగాడు

తమ స్నేహం, జ్ఞాపకాలు వరసగా అతని కళ్ళముందు మెదిలాయి వాళ్ళిద్దరి తల్లిదండ్రులు గుర్తొచ్చారతనికి ఏమనుకుంటూ ఉంటారో ఎంతగా తల్లడిల్లిపోతున్నారో

ఆలోచనల్లోనే పరధ్యానంగా ఇంట్లోకి అడుగు పెడుతున్న సోమశేఖర్‌కి లోపలి నుంచి తండ్రి కంఠం వినిపించి ఆగిపోయాడు

భార్యతో చెపుతున్నాడు నాగభూషణరావు "ఆ బేవకూఫ్‌గాడు, వాడి అప్పతీర్చలేదని ఇంటిమీద కొచ్చి నానా అల్లరీ చేసి వెళ్ళాడు ఇప్పుడేమైంది? వాడి కొడుకు దిక్కులేని చావుచచ్చాడు నాతో పెట్టుకుంటే ఎవరికైనా అంతే" చెప్పడం అయిపోయాకా వికృతంగా నవ్వాడు

సోమశేఖర్‌కి అప్పుడు గుర్తొచ్చింది వారంరోజుల క్రిందట మధుగాడి నాన్న తమ ఇంటికి వచ్చి బాకీ తీర్చలేదని తన తండ్రిని ఏవేవో తిట్టడం! తన తండ్రి వింత ప్రవర్తనకి అసలు కారణం అప్పుడర్థమైందతనికి. అర్థం కాగానే చిగురుటాకులా వణికిపోయాడు. పోలీస్ కేసు వస్తుందనీ కాదు ఏమీకాదు కేవలం తన శత్రువుమీద పగతీర్చుకోవడం కోసం ఎంత ధారుణం? శత్రువు మీద కక్ష ఉంటే అది అతని కొడుకుమీదా తీర్చుకోవడం? మనుషుల్లో ఉండే కిరాతకత్వం యొక్క వికృత స్వరూపాన్ని మొట్టమొదటి సారిగా చూసిన సోమశేఖర్ నిలువెల్లా వణికిపోయాడు.

నెమ్మదిగా లోపలికి ప్రవేశించి తండ్రి వైపు చూసాడు అతని కళ్ళల్లో గర్వంతో కూడిన పైశాచికానందం! చాలాసేపు అలాగే తండ్రి ముఖంలోకి భయం భయంగా చూస్తుండిపోయాడు ఆ క్షణంలో సోమశేఖర్ కళ్ళకి అతని తండ్రి మనుషుల్ని పీక్కుతినే 'రాక్షసుడి'లాగా కనిపించాడు

'చూస్తుందు నీ కళ్ళతో నువ్వే చూస్తావు రాక్షసుణ్ణి' అన్న బాలాజీ మాటలు పదేపదే అతని చెవుల్లో గింగుర్లు తిరుగుతున్నాయి.

'అవును నాకళ్ళతో నేనే చూస్తున్నాను రాక్షసుణ్ణి లేరు లేరని వాదించాను. పురాణకాలం నాటి రాక్షసులకంటే క్రూరాతి క్రూరమైన రాక్షసుణ్ణి ఈకాలంలో కూడా నా కళ్ళతో నేనే చూస్తున్నాను మా నాన్న రాక్షసుడు మా నాన్న రాక్షసుడు' ఆలోచనల సుడిగుండంలో చిక్కుకుపోయి వ్యథతో, బాధతో మూలిగింది అతని లేత మనసు

సాహసోపేతంగా రాక్షసుడిని చంపడానికి రకరకాలుగా పథకాలు వేసి చివరికి నరరూప రాక్షసుడి విషపుకోరలకి బలైపోయిన తన మిత్రులిద్దర్నీ తలచుకొని చాలా కాలం బాధపడ్డాడు సోమశేఖర్ ●